THE HINDU

# Andhra Pradesh: Tobacco Institute of India director calls for 'pragmatic' tax policies



S. Murali ONGOLE | AUGUST 26, 2022




Progressive tobacco farmers being felicitated by the New Delhi-based Tobacco Institute of India, in Ongole on Friday. | Photo Credit: BY ARRANGEMENT

New Delhi-based Tobacco Institute of India (TII) director Sharad Tandan has called for 'pragmatic tax policies' and concerted efforts to curb smuggling of cigarettes to protect the livelihood of lakhs of tobacco farmers and other stakeholders.

The TII is a representative body of farmers, manufacturers, exporters and ancillaries of the cigarettes' segment of the tobacco industry in India.

Taking part in the 22 nd edition of the Tobacco Farmers' Awards presentation ceremony here on Friday, Mr. Tandan called for a stable domestic legal cigarette market, saying that it could be achieved through 'balanced regulations and stability in taxes' with a view to increase offtake of locally grown crop.

He observed that the increase in taxes between 2010 and 2020 had made legal cigarettes in India the least affordable in the world even as the sector accounted for an annual foreign exchange earning of more than ₹6,500 crore.

"As a result, India has become the fourth largest market for illicit cigarettes in the world, resulting in an annual revenue loss of over ₹15,000 crore to the exchequer. It is also adversely affecting the earnings of tobacco farmers and legal cigarette industry," Mr. Tandan said.

The tobacco crop size has shrunk to an average of around 215 million kg per annum from 316 million kg in 2013-14 fiscal year, resulting in loss of over 35 million man-days of employment, he explained.

THE HANS INDIA

# India should align tobacco production pattern with global demand: TII

The Hans India

Hans News Service | 27 Aug 2022



Tobacco Institute of India presenting progressive farmer awards to a tobacco farmer from Andhra Pradesh in Ongole on Friday

**HIGHLIGHTS**

Tobacco Institute of India Director Sharad Tandon observed that though India produces about 13% of the world's tobacco, its value share of exports is just 5%.

Ongole (Prakasam District): Tobacco Institute of India Director Sharad Tandon observed that though India produces about 13% of the world's tobacco, its value share of exports is just 5%. If India aligns its production pattern with global demand, it will raise its share of export earnings substantially, he opined.

The Tobacco Institute of India presented its 22nd edition of TII Tobacco Farmers' Awards to 15 progressive farmers from Andhra Pradesh and Telangana, including lifetime award to one farmer, best farmer awards to seven and recognition awards to seven farmers, honouring their exemplary performance, enhanced productivity levels, at a programme in Ongole on Friday.

TII director Sharad Tandon, Ongole MP Magunta Srinivasulu Reddy, Kandukuru MLA Mangunta Mahidhar Reddy, Tobacco Board vice-chairman Basavaraju, members Mareddy Subbareddy, Varaprasad and Dinesh and others also participated in the programme. Speaking on the occasion, Sharad Tandon explained that the Tobacco Institute of India instituted the awards in 1999, with a view to honour and encourage the cigarette leaf tobacco farming community.

He said that India is the world's second-largest tobacco producer and a leading exporter, with exports of leaf tobacco and tobacco products generating annual foreign exchange earnings of around Rs 6,500 crore. India exports around 50 per cent of its total FCV production. Although tobacco is grown on a small share of the country's farmland, the tobacco industry in India contributes around Rs 12 lakh crore to the economy, according to an ASSOCHAM study, he added.

Tandon said that India has become fourth largest illicit cigarette market in the world, resulting in an estimated annual revenue loss of more than Rs 15,000 crore to the government, as illegal cigarettes now represent about one-third of the Indian legal cigarette market. He said that they do not reduce demand for tobacco, but merely shift it from the legal tax-paid and regulation-compliant products to cheaper, tax-evaded regulation non-compliant illegal products.

*Source: https://www.thehansindia.com/andhra-pradesh/india-should-align-tobacco-production-pattern-with-global-demand-tii-759378*

THE TIMES OF INDIA

# Legal cigarette industry is facing distress due to high taxation and restrictions: TII director Sharad Tandan

TNN | Aug 26, 2022

ONGOLE: Stating that legal cigarette industry in India has been under huge distress in the last decade with a massive drop in cigarette volumes on the back of excessively high taxation, Tobacco Institute of India (TII) director Sharad Tandan has said extreme regulations and high taxation are only producing counter-productive results. He said that regulations have actually not reduced demand for tobacco, but merely shifted it from the legal tax-paid and regulation-compliant products to cheaper, tax-evaded regulation non-compliant illegal products. He appealed to the Centre to look into the issue with a serious note as tobacco is giving substantial returns to the exchequer apart from generating huge employment.

The Tobacco Institute of India (TII) organized the 22nd edition of the tobacco farmers' awards to honour progressive farmers from AP and Telangana, here on Friday. MP Magunta Sreenivasulu Reddy, MLA Manugunta Maheedhar Reddy, tobacco board vice chairman H.C. Basavaraju, board members Mareddy Subrahmanyeswara Reddy, H.R. Dinesh and Podda Varaprasada Rao were also present.

Addressing at the meeting, TII director Tandan said that the current tobacco control law in India is amongst the most stringent in the world particularly when compared with other tobacco producing countries like USA, China, Zimbabwe and Malawi.

"Tobacco control measures in India have also been far more stringent than the top tobacco/cigarette consuming countries, the USA, China and Japan. While legal cigarettes adhere to all regulations, illegal cigarettes do not comply with any regulations such as the mandated large pictorial warnings. In fact, absence of pictorial warnings on packs of smuggled international brands of cigarettes conveys to consumers an impression that these cigarettes are safer alternatives to their legal counterparts. Illegal operators taking advantage of the consumer preference for non-compliant packaging are flooding the Indian markets with attractive cigarette packs without pictorial warnings," anguished Tandan.

# Innovative Method in Tobacco Cultivation

[Eenadu, 27th August 2022]

## పొగాకు సాగులో నూతన విధానాలతో ముందుకు



ఉత్తమ రైతు అవార్డులు, లైఫ్‌టైం అచీవ్‌మెంట్ అవార్డు పొందిన పొగాకు రైతులతో ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే మహీధరరెడ్డి, టీఐఐ డైరెక్టర్ శరద్ టాండన్

- శ్రేష్ఠమైన సాగు విధానాలు పాటిస్తున్న 15 మంది పొగాకు రైతులకు సన్మానం
- భారత ఆర్థిక వ్యవస్థలో సాలీనా రూ.12 లక్షల కోట్లు అందిస్తున్న పొగాకు పరిశ్రమ
- సిగరెట్ మార్కెట్‌లో అక్రమ సిగరెట్ల వాటా 1/3 వంతు
- టీఐఐ డైరెక్టర్ శరద్ టాండన్ వెల్లడి

**ఒంగోలు సబర్బన్:** నూతన సాగు విధానాలతో పొగాకు సాగులో అధిక దిగుబడులు సాధిస్తూ రైతులు ముందుకు సాగుతున్నట్లు టుబాకో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (టీఐఐ) డైరెక్టర్ శరద్ టాండన్ అన్నారు. 22వ టీఐఐ సదస్సు ప్రకాశం జిల్లా ఒంగోలు నగరంలోని ఐటీఏ ఫంక్షన్ హాలులో శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న శరద్ టాండన్ మాట్లాడుతూ ఏటా కర్నాటకలో, ఆంధ్రప్రదేశ్‌లో ఉత్తమ పొగాకు రైతులకు పురస్కారాలు అందించే కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. అందులో భాగంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు సంబంధించి పురస్కారాలు అందించటంతో పాటు ఉత్తమ రైతులను సన్మానిస్తున్నామన్నారు. అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ శ్రేష్ఠమైన పొగాకు సాగు విధానాలను ప్రదర్శించి ఉత్తమ ఫలితాలు పొందిన రెండు రాష్ట్రాల్లోని 15 మందిని ప్రత్యేకంగా సన్మానించామన్నారు. పొగాకు ఉత్పత్తుల ద్వారా సంవత్సరానికి రూ.6500 కోట్ల విదేశీ మారక ద్రవ్యాన్ని ఆర్జిస్తున్నామన్నారు. భారత ఆర్థిక వ్యవస్థలో సాలీనా సుమారు రూ.12 లక్షల కోట్లు భారత పొగాకు పరిశ్రమ అందిస్తుందని కూడా వెల్లడించారు. భారత సిగరెట్ల మార్కెట్‌లో ప్రస్తుతం అక్రమ సిగరెట్ల విక్రయం వాటా 1/3వ వంతు ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. సిగరెట్లపై సుస్థిరమైన పన్ను విధానాలు, ఆచరణీయ పొగాకు విధానాలు, అక్రమ సిగరెట్ల వ్యాపారాన్ని ఎదుర్కోవటం, దొంగ సిగరెట్లపై కఠిన చర్యలు అమలు చేస్తేనే అక్రమాలకు అడ్డుకట్ట వేయగలమని పేర్కొన్నారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ పొగాకు రైతులకు ఆదుకోవాల్సిన అవసరం ఉందన్నారు. పొగాకు ఉత్పత్తి ద్వారా కేంద్ర ప్రభుత్వానికి భారీగా ఆదాయం సమకూరుతోందన్నారు. కార్యక్రమంలో నెల్లూరు ఎంపీ ఆదాల ప్రభాకరరెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్ రెడ్డి, పొగాకు బోర్డు కార్యనిర్వాహక అధికారి బి.బ్రహ్మానాయుడుతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# Award to Virginia Farmers

[Sakshi, 27th August 2022]

## వర్జీనియా రైతుకు పురస్కారం

కొయ్యలగూడెం: కన్నాపురం గ్రామానికి చెందిన యువ రైతు రాజు ఉత్తమ రైతు పురస్కారం అందుకున్నారు. ది టొబాకో ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా వారి ఆధ్వర్యంలో శుక్రవారం ఒంగోలులో జరిగిన సదస్సులో 22వ వర్జీనియా పొగాకు రైతు అవార్డుల కార్యక్రమం నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల పరిధిలో పొగాకు ఉత్పత్తిలో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన రైతులకు అవార్డులు అందించారు. కొయ్యలగూడెం వర్జీనియా పొగాకు వేలం కేంద్రం పరిధిలో తాను ఈ పురస్కారాన్ని అందుకున్నానని రాజు తెలిపారు. పొగాకు బోర్డు ఉపాధ్యక్షుడు బసవరాజు, పొగాకు బోర్డు సభ్యుడు మారెడ్డి సుబ్బారెడ్డి, రైతు నాయకులు గెడా సత్యనారాయణ, గెడా రామ్మోహనరావు, గెడా రత్నాకర్ తదితరులు రాజును అభినందించారు.

**Awards for Tobacco Farmers**

[Andhra Jyothi, 27th August 2022]




ఉత్తమ రైతు అవార్డు అందుకుంటున్న బుల్లిరాజు

# పొగాకు రైతులకు అవార్డులు

దేవరపల్లి, ఆగస్టు 26 : ఇద్దరు పొగాకు రైతులు అవార్డులు సాధించారు. పొగాకు పంటలో ఉత్తమ యాజమాన్య పద్ధతులు పాటించి నాణ్యమైన పొగాకు ఉత్పత్తి చేసిన దేవరపల్లి మండలం ధుమంతుని గూడెం గ్రామానికి చెందిన ధూమంతరావు సుబ్బారావు లైఫ్ అచీవ్‌మెంట్ అవార్డు, దేరవపల్లి గ్రామానికి చెందిన ఈలపోలు బుల్లిరాజు (చిన్ని)లు ఉత్తమ రైతులుగా ఎంపికయ్యారు. ఒంగోలులో టుబాకో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా (టీఐఐ) ఆధ్వర్యంలో శుక్రవారం ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాస్‌రెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే ఎం.మహేంద్రరెడ్డి అవార్డులు అందజేశారు. ఉత్తమ రైతు బుల్లిరాజు, సుబ్బారావులను ఐటీసీ వైస్ ప్రెసిడెంట్ కృష్ణకుమార్, డీపీఐ పొగాకు కంపెనీ జనరల్ మేనేజర్ ప్రభాకర్ అభినందించారు.కార్యక్రమంలో దేవరపల్లి మండల రైతులు కాట్రు వీరవెంకట సత్యనారాయణ, కరుటూరి శ్రీనివాస్, గద్దే శ్రీనివాస్ పాల్గొన్నారు.

# Awards for Tobacco Farmers

[Eenadu, 27th August 2022]




అవార్డులు అందుకుంటున్న రైతులు

## పొగాకు రైతులకు అవార్డులు

దేవరపల్లి, న్యూస్‌టుడే: పొగాకు బోర్డు ఆధ్వర్యంలో ఒంగోలులో నిర్వహించిన ఉత్తమ పొగాకు రైతుల అవార్డులకు దేవరపల్లి మండలంలోని ఇద్దరు రైతులు ఎంపిక అయ్యారు. ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే మహీందర్‌రెడ్డి చేతుల మీదగా దేవరపల్లి మండలం ధూమంతునిగూడెం గ్రామానికి చెందిన ధూమంతరావు సుబ్బారావు పొగాకు జీవ సాఫల్య అవార్డు, దేవరపల్లి గ్రామానికి చెందిన ఈలపోలు బుల్లిరాజు(చిన్ని) ఉత్తమ రైతు అవార్డు అందుకున్నారు. అవార్డులందుకున్న వీరిని ఐటీసీ వైస్ ప్రెసిడెంట్ కృష్ణకుమార్, కరుటూరి శ్రీనివాసు, కాట్రు భీమరాజు, సత్యనారాయణ, పొగాకు రైతులు అభినందించారు.

## Good Prices in the Coming Season Too

[Eenadu, 27th August 2022]

# రానున్న సీజన్‌లోనూ మంచి ధరలు

**పొగాకు రైతులకు పురస్కారాల ప్రదానోత్సవంలో ఎంపీ మాగుంట**

**ఒంగోలు గ్రామీణం, న్యూస్‌టుడే:** పొగాకు పంటకు ఈ ఏడాది మార్కెట్‌లో మంచి ధరలు వచ్చాయని.. రానున్న సీజన్‌లోనూ ఇది పునరావృత మవుతుందని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. టొబాకో ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో శుక్రవారం ఒంగోలులో పొగాకు రైతులకు పురస్కార ప్రదానోత్సవం జరిగింది. ఎంపీ మాట్లాడుతూ ఈ ఏడాది ధరలను చూసి కౌలు పెంచుకోవద్దని.. దాంతో పాటు సాగు ఖర్చులను తగ్గించుకోవాలని సూచించారు. సిగరెట్ తయారీ సంస్థలు రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలన్నారు. పొగాకు రైతుల సమస్యల పరిష్కారానికి మొదటినుంచీ తన వంతు కృషి చేస్తున్నానని.. పార్లమెంటు సమావేశాల్లోనూ చర్చించేందుకు ఎక్కువ సమయం అడిగేవాడినని గుర్తు చేశారు. మార్కెట్ సంక్షోభంలో ఉన్నప్పుడు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఫెడరేషన్ ద్వారా రూ.100 కోట్లు కేటాయించి గిట్టుబాటు ధర వచ్చేలా చేశారన్నారు. కందుకూరు ఎమ్మెల్యే మానుగుంట మహీధర్‌రెడ్డి మాట్లాడుతూ ఐటీసీ సంస్థ గుత్తాధిపత్యం కారణంగా ఒక్కో సమయంలో మంచి ధర రావడం లేదన్నారు. రైతుల నుంచి పన్నుల రూపంలో వసూలు చేసిన సొమ్ము బోర్డు దగ్గర ఉందని.. సంక్షోభ సమయంలో బోర్డే అండగా ఉండాలని కోరారు. రైతు సాగు చేసిన పంట నుంచి వచ్చే సిగరెట్‌ను బహిరంగ మార్కెట్లో తాగితే జరిమానా విధించడం ఏమిటని.. అలాంటి ప్రభుత్వ నిర్ణయాలు సమస్యగా మారినట్లు వివరించారు. కార్యక్రమంలో టీబీఐ డైరెక్టర్ శరద్ టాండన్, పొగాకు బోర్డు ఉపాధ్యక్షులు బసవరాజు, బోర్డు సభ్యులు మారెడ్డి సుబ్బారెడ్డి, హెచ్‌ఆర్ దినేష్, పి.వరప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు. అనంతరం ప్రకాశం, నెల్లూరు, పశ్చిమగోదావరి, పల్నాడు జిల్లాల్లోని వివిధ వేలం కేంద్రాల పరిధిలో 15 మంది రైతులను ఎంపికచేసి సత్కరించారు. ఎం.దశరథరామయ్య(శెట్టిపాలెం), పలేటి మాధవరావు(కొవ్వూరు), ఎస్.వీరరాజు(వల్లూవారిగూడెం), ఆకుల సుబ్రహ్మణ్యం (ఆక్కంపేట), బి.కృష్ణారెడ్డి(నన్నూరుపాడు), బొడపాటి కొండయ్య (కురిచేడు), వై.లక్ష్మీసౌజన్య (వినుకొండ), బి.జగన్‌మోహన్‌రెడ్డి(కంబాలపాడు), కె.ప్రవీణ్‌కుమార్(నందనవనం), వై.రాజు(కన్నాపురం), ఈ.బుల్లిరాజు(దేవరపల్లె), ఎం.గోవిందరాజులు(బసవన్నపాలెం), ఇంటూరి శ్రీనివాసరావు(వేమూరపాడు), తిక్కప్ప(పుచ్చలదిన్నె), డి.వెంకటసుబ్బారావు (దుమంతునిగూడెం) తదితరులు పురస్కారాలు అందుకున్నవారిలో ఉన్నారు.



పురస్కారాలు అందుకున్న రైతులతో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే మహీధరరెడ్డి, టీబీఐ డైరెక్టర్ శరద్ టాండన్, పొగాకు బోర్డు ఉపాధ్యక్షులు బసవరాజు, బోర్డు సభ్యులు మారెడ్డి సుబ్బారెడ్డి తదితరులు



వివిధ జిల్లాల నుంచి హాజరైన రైతులు

## Kannapuram Resident Gets Best Tobacco Farmer Award

[Andhra Jyothi, 27th August 2022]

6

# కన్నాపురం వాసికి ఉత్తమ పొగాకు రైతు పురస్కారం

**కొయ్యలగూడెం గ్రామీణ, న్యూస్‌టుడే:** ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పొగాకు ఉత్పత్తిలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన రైతుల పురస్కారానికి కొయ్యలగూడెం మండలం కన్నాపురం గ్రామానికి చెందిన ఎలుగూరి రాజు ఎంపిక య్యారు. టుబాకో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా(టీఐఐ) ఆధ్వర్యంలో ఒంగోలులో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఈ మేరకు తనకు పురస్కారాన్ని అందజేసినట్లు రైతు రాజు ఒక ప్రకటనలో వెల్లడించారు.




ఉత్తమ రైతు పురస్కారం అందుకుంటున్న ఎలుగూరి రాజు

## Kondaiah is the Best Tobacco Farmer

[Eenadu, 27th August 2022]

# ఉత్తమ పొగాకు రైతుగా కొండయ్య

**కురిచేడు:** బర్లీ పొగాకు సాగులో ఉత్తమ రైతుగా మండలంలోని పెనగమూరు గ్రామానికి చెందిన బోడపాటి కొండయ్య 2021 సంవత్సరానికి ఎంపికయ్యారు. టుబాకో ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా ఏటా జాతీయ స్థాయిలో పురస్కారాలు ప్రకటిస్తుంటోంది. టుబాకో ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా, కేంద్ర పొగాకు పరిశోధనా కేంద్రం, పొగాకు బోర్డు సంయుక్తంగా ఎంపిక చేసే ఈ పురస్కారానికి ఈ ఏడాది కొండయ్యను ఎంపిక చేశారు. ఐటీసీ కంపెనీ వారు సూచించిన విధంగా ఉత్తమ వ్యవసాయ పద్ధతులు పాటించి వర్షాధార పంటగా 70 ఎకరాల్లో బర్లీ పొగాకు సాగు చేస్తున్నట్లు తెలిపారు. అచ్చు వేసి పొగ మొక్కలు నాటడం, సిఫారసు చేసిన ఎరువులు, పురుగుమందులు వాడటం, తల తుంచి పిలకలు తీయటం, సరైన పంట దశలో పొగాకు రెంచడం, ఎండకు ఎండకుండా సరైన విధంగా అత్యంత నాణ్యతగల పొగాకు పండించటం ఆయన ప్రత్యేకతగా



**ఉత్తమ రైతు పురస్కారం అందజేస్తున్న ఎంపీ మాగుంట, ఎమ్మెల్యే మానుగుంట**

పేర్కొన్నారు. పురస్కారాన్ని ఒంగోలు పార్లమెంట్ సభ్యుడు మాగుంట శ్రీనివాసులరెడ్డి, కందుకూరు శాసనసభ్యులు మానుగుంట మహీధర్‌రెడ్డి చేతుల మీదుగా శుక్రవారం ఒంగోలులోని సాయి ఫంక్షన్ హాలులో వెండి జ్ఞాపిక, రూ.25 వేల నగదు అందజేశారు. మండల రైతు నాయకులు చెంచిరెడ్డి, శ్రీనివాసరెడ్డి, నర్సిరెడ్డి, ఐటీసీ సంస్థ తరపున వైస్ ప్రెసిడెంట్ జి. కృష్ణకుమార్, వెంకట్రామిరెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, చిట్టూరి ప్రసాద్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

**Presentation of Awards to Tobacco Farmers**

[Sakshi, 27th August 2022]



# పొగాకు రైతులకు అవార్డుల ప్రదానం




అవార్డు గ్రహీతలతో ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే మాగుంట మహీంద్రరెడ్డి తదితరులు

**దేవరపల్లి:** స్థానిక పొగాకు వేలం కేంద్రం పరిధిలోని ఇద్దరు రైతులు ఉత్తమ రైతు అవార్డులకు ఎంపికయ్యారు. ధుమంతునిగూడెంకు చెందిన ధుమంతరావు వెంకట సుబ్బారావు, దేవరపల్లికి చెందిన ఈలపోలు చిన్నికి 2020–21 సీజన్‌కు ఉత్తమ అవార్డులు దక్కాయి. టుబాకో ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియా ఈ అవార్డులను అందజేసింది. ధుమంతురావు వెంకట సుబ్బారావుకు లైఫ్ అచీవ్‌మెంట్ అవార్డు, ఈలపోలు చిన్నికి ఉత్తమ రైతు అవార్డు లభించాయి. గుంటూరులో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసరెడ్డి, కందుకూరు ఎమ్మెల్యే మాగుంట మహీంద్రరెడ్డి చేతుల మీదుగా రైతులకు ఈ అవార్డులను ప్రదానం చేశారు. పొగాకు సాగులో ఉత్తమ యాజమాన్య పద్ధతులు, బిందు సేద్యం, ఎరువుల యాజమాన్యం, అధిక దిగుబడులు, సగటు ధరను పరిగణనలోకి తీసుకుని ఉత్తమ రైతు అవార్డులకు ఎంపిక చేసినట్టు అధికారులు తెలిపారు.

# Best Farmer Award for Hard Work

[Eenadu, 27th August 2022]

## సాగులో నేటి మహిళ

### కృషికి దక్కిన ఉత్తమ రైతు పురస్కారం



ఎంపీ శ్రీనివాసులరెడ్డి చేతుల మీదుగా జ్ఞాపిక అందుకుంటున్న మహిళా రైతు లక్ష్మి సౌజన్య

**వినుకొండ, న్యూస్‌టుడే :** ఆకాశంలో సగం.. అవనిలో సగం అంటూ నేటి మహిళలు సాగులోనూ సత్తా చాటుతున్నారు. అవార్డులు అందుకుంటున్నారు. భారత పొగాకు సంస్థ ప్రతినిధుల చేతుల మీదుగా గురువారం పురస్కారాలు అందుకున్న వారిలో వినుకొండకు చెందిన యనమదల లక్ష్మిసౌజన్య ఒకరు. ఆంధ్రా, కర్ణాటక, తెలంగాణలో వినుకొండ బర్లీ పండించిన రైతుల్లో ఉత్తమ యజమాన్య పద్ధతులు ఆచరిస్తూ అధిక దిగుబడులు సాధించినందుకు ఆమె ఈ అవార్డుకు ఎంపికయ్యారు. ఒంగోలు పొగాకు భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో పార్లమెంటు సభ్యుడు మాగుంట శ్రీనివాసులరెడ్డి చేతుల మీదుగా వెండి జ్ఞాపిక రూ.25 వేలు నగదు పురస్కారం అందుకున్నారు. 13 ఏళ్లుగా తమ సంస్థకు పొగాకు ఉత్పత్తి అందజేస్తున్న మహిళా రైతు మూడు రాష్ట్రాల పరిధిలో ఉత్తమ రైతుగా ఎంపిక కావడంపై జీపీఐ జనరల్ మేనేజర్ ప్రభాకరరావు ఆనందం వ్యక్తం చేస్తూ అభినందించారు.

### అధిక దిగుబడి, ధర ప్రత్యేకత

గత పంట కాలంలో వినుకొండ బర్లీ 13 ఎకరాలు సాగు చేసిన ఆమె తన భర్త లక్ష్మి నారాయణ తో కలిసి నూతన యజమాన్య పద్ధతులు పాటించడంతో సగటున ఎకరాకు 9.50 క్వింటాళ్ల దిగుబడి సాధించారు. పంట నాణ్యతగా ఉన్నందున ధర విషయంలో అత్యధిక ధర కిలో రూ.105 ఉంటే అందరి కన్నా మిన్నగా కిలో రూ.102 పొందారు. దిగుబడితో పాటు మంచి ధర పొందడంతో ఈ అవార్డుకు ఎంపికయ్యారని జీపీఐ అధికారి వీరారెడ్డి తెలిపారు.

**Working towards the Welfare of the Tobacco Farmers**
[Sakshi, 27th August 2022]




అవార్డు పొందిన పొగాకు రైతులతో ఎంపీ మాగుంట, బోర్డు వైస్ చైర్మన్ బసవరాజు, శరత్‌పాండ్యన్ తదితరులు

# పొగాకు రైతుల సంక్షేమానికి కృషి

» అవార్డుల ప్రదానోత్సవ సభలో ఎంపీ మాగుంట

ఒంగోలు(కలెక్టరేట్), ఆగస్టు 26 : పొగాకు రైతుల సంక్షేమం కోసం ముందుండి కృషి చేస్తానని ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి పేర్కొన్నారు. టుబాకో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా ఢిల్లీ ఆధ్వర్యంలో స్థానిక ఐఈటీపీ ఫంక్షన్ హాలులో శుక్రవారం నిర్వహించిన పొగాకు రైతుల అవార్డు ప్రదానోత్సవ సభలో ఆయన పాల్గొని మాట్లాడారు. పొగాకు రైతులు ఎదుర్కొంటున్న ఒడిదొడుకులను కేంద్రంతోపాటు ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రైతులు కూడా సాగు ఖర్చును తగ్గించుకోవాలని సూచించారు. కందుకూరు ఎమ్మెల్యే మహీధర్‌రెడ్డి మాట్లాడుతూ ఎన్ని ఆటుపోట్లు ఎదురైనప్పటికీ పొగాకు రైతులు ధైర్యంగా సాగుచేస్తూ ముందుకు సాగుతున్నారని తెలిపారు. బోర్డుకు విస్తృత అధికారాలు ఉన్నందున కష్టకాలంలో పొగాకు రైతులను ఆదుకోవాలన్నారు. అనంతరం 16 మంది రైతులకు అవార్డులను ప్రదానం చేశారు. ఐటీసీ ప్రతినిధి శరత్ పాండ్యన్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బోర్డు వైస్ చైర్మన్ బసవరాజు, సభ్యులు దినేష్, మారెడ్డి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**అవార్డులు పొందిన రైతులు వీరే..**

ఎస్‌ఎల్‌ఎస్ రీజియన్ పరిధిలో మార్నేని దశరథరామయ్య (కనిగిరి), వలేటి మాధవరావు(కందుకూరు-1), నత్తనపల్లి వీరరాజు (జేఆర్‌గూడెం-2), అకుల సుబ్రహ్మణ్యం (జేఆర్‌గూడెం-1), బసిరెడ్డి జగన్మోహన్‌రెడి (పొదిలి), కొమ్మాలపాటి పవన్‌కుమార్ (కందుకూరు-1) అవార్డులను అందుకున్నారు. వీబీ రీజియన్ పరిధిలో బోడపాటి కొండయ్య (కొండపి), యనమదుల లక్ష్మీసౌజన్య (కొండపి), ఎస్‌బీసీఎస్‌లో టి.కృష్ణారెడ్డి (కొండపి), ఎం.గోవిందరాజులు (వెల్లంపల్లి), ఇంటూరి శ్రీనివాసరావు (ఒంగోలు-2), డి.వెంకటసుబ్బారావు (దేవరపల్లి), తిక్కవ్వ (ఒంగోలు-2) అవార్డులను పొందారు. ఎన్‌ఎల్‌ఎస్ విభాగంలో యలుగూరిరాజు (కొయ్యలగూడెం), ఏలపోలు బుల్లిరాజు (దేవరపల్లి)కు అవార్డులు లభించాయి.

అదన

రుణం

ఒంగోలు నగరం, ఆగస్టు 26 : జగనన్న ఇంటి నిర్మాణం లబ్ధిదారులకు భారంగా మారింది. ప్రభుత్వం ఇస్తున్న యూనిట్ వ్యయం సరిపోకపోవడంతో అనేకమంది గృహ నిర్మాణాలకు విముఖత చూపుతున్నారు. కొందరు మధ్యలోనే పనులను ఆపివేస్తున్నారు. పరిస్థితిని గుర్తించిన ప్రభుత్వం ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేసేందుకు డ్వాక్రా మహిళలకు అదనపు రుణం ఇస్తున్నట్టు ప్రకటించింది. కానీ అది అర్హులందరికీ అందని పరిస్థితి నెలకొంది.

**పొదుపు మహిళలకు**



ఇన్వెస్టుమెంటు ఫండ
ఈ రుణాలు ఇవ్వాల